

భద్రాచలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పువ్వాడ




మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
మంగళవారం | 10 | అక్టోబర్ | 2023 | పేజీలు : 10


# మోగిన ఎన్నికల నగారా

- నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్
- 30న పోలింగ్
- డిశెంబర్ 3న లెక్కింపు
- అమలులోకి ఎన్నికల కోడ్
- పోలీసుల ముమ్మర తనిఖీలు

**ఖమ్మం, అక్టోబర్ 9(మనం బ్యూరో):** ఎన్నికల నగారా మోగింది. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. 30న పోలింగ్, డిశెంబర్ 3న ఫలితాలు ఉంటాయని కేంద్ర ఎన్నికల కమిషన్ పేర్కొంది. దీంతో జిల్లా ఎన్నికల ప్రవర్తనావళి అమలుకు అధికారులు చర్యలు చేపట్టారు. వైరా, తల్లాడ, మధిరలో పోలీసుల తనిఖీల్లో డబ్బు పట్టుబడింది. అన్ని చోట్లా ఫ్లెక్సీలను తొలగించారు.

నవంబర్ 3 నుండి 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 13న నామినేషన్ల పరిశీలన, 15 వరకు ఉపసంహరణ ఉంటుంది. 30న పోలింగ్ ఉంటుంది. డిశెంబర్ 3న ఫలితాలు వస్తాయి. రాష్ట్రంలో ఒకేసారి ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల షెడ్యూల్ రావడంతో కోడ్ అమలులోకి వచ్చింది. అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయాయి.

**ప్రచారం షురూ...**

ఇప్పటికే ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది. అయితే కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటక ఇంకా రాకపోవడంతో ప్రచారం వేడెక్కలేదు. మరో పక్క బిఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారం ఉధృతం చేయనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన ఇంకా ఆలస్యం కానుంది. వామపక్షాలతో పొత్తు ఉండడంతో వాటికి ఏ ఏ సీట్లను కేటాయించాలనే విషయంపై తర్జనభర్జన జరుగుతోంది.



# అమల్లోకి ఎన్నికల కోడ్

## – కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 09 (మనం ప్రతినిధి) :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఈ నెల 9 నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు . సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ నిబంధనలను కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల , ఎస్పి డాక్టర్ వినీత్ ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వివరించారు . కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3 వ తేదీన నోటిఫికేషన్ విడుదల అవుతుందని జిల్లా కలెక్టర్ చెప్పారు . నవంబర్ 3 వ తేదీ నుంచి నామినేషన్లను స్వీకరించనున్నామని చెప్పారు . నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ నవంబర్ 10 , 13 వ తేదీన స్క్రూట్నీ నిర్వహించనున్నట్లు చెప్పారు . నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 15 వరకు ఉన్నదని , నవంబర్ 30 వ తేదీన ఎన్నికలు నిర్వహించి , డిసెంబర్ 3 న కౌంటింగ్ ప్రక్రియ చేపట్టనున్నట్లు చెప్పారు . ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా పకడ్బందిగా అమలు చేసేందుకు 24 గంటలు పనిచేయు విధంగా 1950 నెంబర్ తో కంట్రోల్ రూము ఏర్పాటు చేస్తామని చెప్పారు . కంట్రోల్ రూముకు , సి- విజిల్ యాప్ కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు . ఎన్నికలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించుటలో ప్రజలు సమస్యలను కంట్రోల్ రూముకు కానీ , సి విజిల్ 2లో..



# ఎన్నికలు పకడ్బంధీగా నిర్వహించేందుకు చర్యలు

## కలెక్టర్ విపి గౌతమ్, సీపి విష్ణు ఎస్.వారియర్

**ఖమ్మం, అక్టోబర్ 9(మనం బ్యూరో):** స్వేచ్ఛ, న్యాయమైన ఎన్నికలు జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై ఎంసిసి, ఎస్ఎస్టి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీములతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల షెడ్యూల్ విడుదల ప్రకటించినందున సోమవారం మధ్యాహ్నం నుండి ఎన్నికల ప్రక్రియ ముగియు తేదీ డిసెంబర్ 5 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ని ఖచ్చితంగా అమలుచేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఫ్లయింగ్ స్క్వాడ్ లను వెంటనే క్రియాశీలం చేయాలన్నారు. ఎస్ఎస్టి టీములను నోటిఫికేషన్ తేదీ నుండి క్రియాశీలం చేయాలన్నారు. ఓటర్లను భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురిచేయడం, డబ్బు విచ్చలవిడిగా పంచడం చేయకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. నగదు కదలికలపై గట్టి నిఘా పెట్టాలన్నారు. సి విజిల్ యాప్ పై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. స్టార్ క్యాంపెనర్ వాహనాన్ని తనిఖీ చేయాలని 2లో..

# గ్రీవెన్స్‌డే దరఖాస్తులు పరిష్కరించాలి

## అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశం



**ఖమ్మం, అక్టోబర్ 9(మనం బ్యూరో) :** గ్రీవెన్స్ డే లో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలకై సూచించారు. కొణిజర్ల మండలం లాలాపురం గ్రామంకు చెందిన కొమ్ము భద్రయ్య తాను రెండవ విడత దళితబంధు పథరంకు దరఖాస్తు చేసుకోవడం జరిగినదని, తన పేరు లిస్టులో నమోదు కాలేదని తాను వికలాంగుడనని తనకు దళితబంధు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును, చింతకాని మండలం తిమ్మినేనిఆపలెంకు చెందిన సూరేపల్లి ప్రమిల తాను గత 43 సంవత్సరములుగా తన కుటుంబం జీవనం సాగిస్తున్నామని తన భర్త 2012లో మరణించడం జరిగినదని, తనకు దళితబంధు పథకం మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్కు సూచించారు. కూసుమంచి మండలం నేలపట్ల గ్రామంకు చెందిన గ్రామ పెద్దలు గ్రామంలో గ్రామకంఠం బావిని ఆక్రమించుకోవడం జరిగినదని, గ్రామంలో ఉన్న ఉప్పు నీళ్ళ బావిని గ్రామ ప్రజలకు ఇప్పించగలరని, గ్రామంలో సైడ్ డ్రైన్ ఆసంపూర్తిగా నిర్మించడం వల్ల నీరు నిలిచి వ్యాధుల బారీనపడడం జరగుచున్నదని సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా పంచాయితీ అధికారికి సూచించారు. తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంకు చెందిన షేక్ జాన్బీ బిల్లుపాడు రెవెన్యూ గ్రామం సర్వేనెం.141ఆలో విస్తీర్ణం 3 ఎకరాలు భూమి 2001,2002లో ప్రభుత్వ వారు సేక్సీంద్ ఇనాం భూమిఇవ్వడం జరిగినదని దరణిలో అసైన్మెంట్ భూమి అని చూపించడం జరుగుచున్నదని ఆట్టి ఆప్షన్ మార్పు చేసి ఇనాం భూమిగా మార్పించగలరని సమర్పించిన దరకాస్తును తగు చర్య నిమిత్తం కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారు.

''గ్రీవెన్స్ డే''లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ఉద్యానవన శాఖ అధికారి అనసూయ, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చింది

## – రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 9 (మనం ప్రతినిధి):** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలను భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం పకడ్బందిగా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ..... భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 కు షెడ్యూల్ విడుదల చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు , వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.వెబ్ సైట్లలో నేతల ఫోటోలు తొలగించాలి .... రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాల చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు.నవంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, అప్పటి వరకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది శిక్షణ తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి అదే రోజు అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.2023 తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో 80 ఏళ్ళ పై బడిన వారికి, దివ్యాంగులకు ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందని, దీనికి ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో దివ్యాంగుల ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు , ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు సేకరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్ ,ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లు మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో రిటర్నింగ్ అధికారులకు భద్రత ఏర్పాటు చేయాలని, అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్ లో అన్ని అంశాలు నింపారో లేదో చెక్ చేసుకోవాలని,జీ నింపని పక్షంలో సదరు అభ్యర్థులకు రాతపూర్వకంగా సమాచారం అందించాలని అన్నారు ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన ప్రతినిధులు ప్రభుత్వ మిషనరీ ఎన్నికల కోసం వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని, అక్టోబర్ 30 వరకు వచ్చే నూతన ఓటరు దరఖాస్తులను పరిశీలించాలని, ఓటింగ్ స్లిప్పుల పంపిణీ నామినేషన్ల ముగింపు తేది అనంతరం నుంచి చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటితో తుమ్మల భేటి

## –ఎన్నికల వ్యూహాల పై కసరత్తు

**ఖమ్మం, అక్టోబర్ 9(మనం బ్యూరో) :** : తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో ఆ పార్టీ నేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం భేటి అయ్యారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల్లో అనుసరించాల్సిన అంశాలపై చర్చించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు సాధించేందుకు వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అనుసరించాల్సిన విధివిధానాల గురించి మాట్లాడుకున్నారు.



# అమల్లోకి ఎన్నికల కోడ్

(మొదటి పేజీ తరువాయి)

యాప్కు కానీ తెలియచేయాలని చెప్పారు . క్వాలిటీ రెస్పాన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు . ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న రాజకీయ పార్టీల నాయకుల ఫోటోలు 24 గంటల్లోగా , ప్రభుత్వ స్థలాలలో ఉన్న రాజకీయ పార్టీల పోస్టర్లు , బ్యానర్లను , గోడలపై రాతలను 48 గంటల లోగా తొలగించేందుకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు . ఎన్నికల ప్రవర్త నియమావళిని ప్రభావంతంగా అమలు చేసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్స్ , ఎస్ఎస్‌పి , ఎంసీఎంసీ , యంసిసి టీములను ఏర్పాటు చేసినట్లు చెప్పారు . ఎన్నికల సంఘ నియామవళిననుసరించి ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ప్రచార పోస్టర్లు , కరపత్రాలు ముద్రించే ప్రింటింగ్ సంస్థలు కచ్చితంగా వాటిపై ప్రింటర్ పేరు పబ్లిషర్ పేరు , మొబైల్ నెంబర్ ను విధిగా ప్రచురించాలన్నారు . అలా చేయని పక్షంలో బాధ్యులపై ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు . నామినేషన్స్ స్వీకరణకు 10 రోజుల ముందు వరకు అక్టోబర్ 1 , 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వ్యక్తులు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు . ఈ అవకాశం అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు . జిల్లాలో ఎన్నికలను స్వేచ్ఛాయుత , ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా ప్రజలు మీడియా ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు . జిల్లాలోని 5 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో 1095 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు . జిల్లాలో మొత్తం 9,45,094 మంది ఓటర్లున్నారని వారిలో పురుషులు 4,61,315 మంది , మహిళలు 4,83,741 మంది , 38 మంది ట్రాన్స్జండర్లు , యన్ఆరలు 43 మంది , సర్వీసు ఓటర్లు 731 మంది , దివ్యాంగ ఓటర్లు 14930 మంది , 18–19 వయస్సున్న ఓటర్లు 22096 మంది , 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లు 13082 మంది ఉన్నట్లు చెప్పారు . అన్ని పోలింగ్ కేంద్రాల్లో మంచినీరు , విద్యుత్ , మరుగుదొడ్లు , ర్యాంపులు , వీల్చైర్లు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు . అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని 8 కొండరెడ్ల ఆవాసాల్లో 692 మందికి ఓటుహక్కు కల్పనపై కేంద్ర ఎన్నికల సంగం అభినందించినట్లుచెప్పారు . నూరుశాతం ఎపిక్కార్డులు పంపిణి ప్రక్రియ పూర్తి అయినట్లు చెప్పారు . 170 మంది సెక్టోరియల్ అధికారులను నియమించినట్లు చెప్పారు . పోటీ చేయు అభ్యర్థులకు సువిధ యాప్ ద్వారా అన్ని రకాల అనుమతులు జారీ చేయనున్నట్లు చెప్పారు . జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ జిల్లాలో 223 పోలింగ్ కేంద్రాలను తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నట్లు చెప్పారు . అభ్యర్థులు ఆయా ప్రాంతాల్లో పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు . 24 గంటలు పనిచేయు విధంగా అంతరాష్ట్ర , జిల్లా సరిహద్దులో పటిష్ట బద్రత ఏర్పాట్టు చేసినట్లు చెప్పారు . నగదు లావాదేవీలకు సంబంధించి ఆధారాలను వెంటతెచ్చుకోవాలని చెప్పారు . సీజ్ చేసిన నగదుకు తగిన ఆధారాలు చూపిన పక్షంలో 24 గంటల్లో విడుదల చేస్తామని , ఆధారాలు చూపకపోతే అక్రమంగా బావించి సీజ్ చేసి తదుపరి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు . జిల్లాలో ఎన్నికలను స్వేచ్ఛాయుత , ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తమవంతు సహకారం అందిస్తున్నారు . రాజకీయ పార్టీల ప్రతినిధులు , ప్రజలు సహకరించాలని కోరారు . ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎన్నికల సంఘ నియమ నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు . ర్యాలీలు , సభలు , సమావేశాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని చెప్పారు . రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ప్రచార కార్యక్రమాలు నిలిపివేయాలని చెప్పారు . ప్రజా ప్రాతినిధ్య చట్టం అమల్లో ఉంటుందని చెప్పారు . సోషల్ మీడియా , ఇతర మీడియాలలో కుల , మతాల పరంగా తప్పుడు పోస్టులు చేసే వ్యక్తులపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు . సోషల్ మీడియా , ఇతర మీడియాల్లో వచ్చే వార్తలపై పటిష్ట పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు . అనుమతి పొందిన తుపాకులను ఆయా పోలీస్ స్టేషన్లలో అప్పగించాలని ఆయన సూచించారు . ప్రజలు ఏదేని సహాయతకు సంబంధిత పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు . ఈ సమావేశంలో డిపిఆర్ఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

# ఎన్నికలు పకడ్బంధీగా

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తెలిపారు. టీముల వాహనాలకు ఎన్నికల కమిషన్ లోగోతో పాటు, కెమెరా, జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటుచేయాలన్నారు.

సమావేశంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, ఏసీపీ లు సంబంధిత రిటర్నింగ్ అధికారులతో సమావేశమై టీముల కు షిఫ్టింగ్ పద్ధతిన విధులు కేటాయించాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద నిఘా పటిష్టం చేయాలన్నారు. భద్రతా సిబ్బందికి వసతికి కేటాయించిన భవనాలు రాజకీయ పార్టీల వ్యక్తులకు సంబంధం లేనివి గుర్తించాలన్నారు. కేటాయించిన షిఫ్ట్ విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఆర్డీవోలు, ఎసిపిలు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.15.10 కోట్లతో అభివృద్ధి పనులు

..మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన

**భద్రాచలం, అక్టోబర్ 9 (మనం న్యూస్):** భద్రాచలం,చర్ల, వెంకటాపురం,దుమ్ముగూడెం, వాజేడు మండలాల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు గాను భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు ఆయా పనులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. భద్రాచలం పట్టణంలో రూ.2.60 కోట్లతో నిర్మించనున్న సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలో రూ.50 లక్షలతో నిర్మించనున్న సమగ్ర కూరగాయల మార్కెట్ సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలో రూ.1.10 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారులు, డ్రైన్స్ నిర్మాణ పనులకు, భద్రాచలం పట్టణంలో సుభాష్ నగర్ కాలనీ వద్ద రూ.38 కోట్లతో నిర్మించనున్న మిగులు కరకట్ట నిర్మాణ పనులకు, పట్టణంలో ఏరియా హాస్పిటల్ నందు రూ.21.50 లక్షలతో నిర్మించిన కిచెన్ కాంప్లెక్స్, సీసీ రోడ్స్ తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు. దుమ్ముగూడెం మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.1.50 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారులు సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు, చర్ల మండలం చర్ల గ్రామ పంచాయతీ నందు రూ.50 లక్షలతో సమగ్ర కూరగాయల మార్కెట్ సముదాయం నిర్మాణ పనులకు,చర్ల మండలం నందు రూ.1.50 కోట్లతో నిర్మించనున్న నిర్మించనున్న సీసీ రహదారులు, డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలో రూ .1 కోటితో నిర్మించనున్న సెంట్రల్ లైటింగ్ సెంట్రల్ డివైడర్ నిర్మాణ పనులకు, గ్రామం నందు రూ .73.50 లక్షలతో నిర్మించనున్న సమీకృత కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గొల్లగూడెం గ్రామంలో రూ .71.50 లక్షలతో నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులకు,మరికెల గ్రామంలో రూ .38.50 లక్షలతో నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులకు,వెంకటాపురం మండలంలోని వివిధ



గ్రామాల్లో రూ.1.66 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారులు చెరువుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.వాజేడు మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.1.50 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్య, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, జడ్పీ సీఈఓ విద్యాలత, ఎస్పీ వినీత్, రవిబాబు, పంచాయతీ రాజ్ డిఈ మంగ్య, ఇరిగేషన్ శాఖ అధికారి వేంకటేశ్వర రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో సిఎం కేసీఆర్ ముందంజ

- **కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**
- **మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కావడం ఖాయం**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 9 (మనం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో సిఎం కేసీఆర్ ముందున్నారని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలంలో గృహలక్ష్మి పథకంలో లబ్ది దారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందించేందుకు నిర్వహించిన సమావేశంలో వనమా మాట్లాడుతూ అభివృద్ధి చేసే నాయకుడు కావాలా లేక డబ్బులు సంచులతో వచ్చే నాయకుడు కావాలా ప్రజలే నిర్ణయించుకోవాలని ఎమ్మెల్యే వనమా ప్రజలను విజ్ఞప్తి చేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటు ఉండే నాయకుడు కావాలా లేక విజిటర్స్ కావాలా అంటూ, ఎమ్మెల్యే వనమా స్థానికోత్తర నాయకత్వాన్ని ఎత్తిచూపారు. తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్, మీ దీవెనలతో మరోసారి కొత్తగూడెం నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నానని నన్ను ఆశీర్వదించండి అంటూ ఎమ్మెల్యే వనమా ప్రజలను అభ్యర్ధించారు. చుంచుపల్లి మండలంలో సుమారు 200 మంది గృహ లక్ష్మీ లబ్ధిదారులకు ఎమ్మెల్యే వనమా ప్రొసీడింగ్స్ కాపీలను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఎంపీపీ



బాదవత్ శాంతి, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచులు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాటలతో పబ్బం గడుపుతున్న కేసిఆర్

- **తెలంగాణ ఇచ్చింది తల్లి సోనియాగాంధీ**
- **తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం 6 గ్యారెంటీ సంక్షేమ పథకాలు**
- **టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 9 (మనం ప్రతినిధి):** మాయ మాటలతో పబ్బం గడుపుతున్న కేసిఆర్ చేతల్లో ప్రజలకు సున్నా చూపెడుతున్నారని టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఎద్దేవా చేశారు. సోమవారం కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంతోటి పాల్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండలంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోతున్న 6 గ్యారంటీ పథకాలను ప్రచారం చేస్తూ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎడవల్లి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెసేనని, ఎడవల్లి కృష్ణ స్పష్టం చేశారు. గడప గడపకు కాంగ్రెస్ మరియు ఆరు గ్యారంటీ కార్డుల అందులో అంశాలను ప్రజలకు తెలుపుకుంటు ముందుకు కదిలారు. రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్, బి.ఆర్.యస్ ఇంటికి వెళ్ళడం ఖాయం, కేసీఆర్ మాటలు తాగుబోతు మాటలు నీటి మీద రాతలు తప్ప ఉపయోగం లేదని, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే, తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ అరు గ్యారంటీ కార్డులను కూడా నిలబెట్టుకుంటారని, అందరూ కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఎడవల్లి అభ్యర్థించారు. ఆరు గ్యారంటీలమహాలక్ష్మి పథకం మహిళలకు ప్రతి నెలా రూ. 2 వేల సాయం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. రూ. 5 వందలకే వంట గ్యాస్ సిలిండర్.రైతు భరోసా రైతులు, కౌలురైతులకు ఏటా రూ. 15 వేలు పంట పెట్టుబడి సాయం. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12 వేలు సాయం. వరి పంటకు ప్రతి క్వింటాల్కు రూ. 5 వందల బోనస్. గృహజ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేనివారికి ఇంటి స్థలంలో నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం. ఉద్యమకారుల కుటుంబాలకు 250 చ.గజాల స్థలం కేటాయింపు. యువ వికాసంతో విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి అని ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూస్తామని ఎడవల్లి కృష్ణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.బ్లాక్ డెలిగేట్ రాయల శాంతయ్య,



కొత్తగూడెం బి.సి సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షుడు శనగ లక్ష్మణ్, చుంచుపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ ఫక్రొద్దిన్, కొత్తగూడెం టౌన్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ గులాం మతీన్, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చారి, కొత్తగూడెం పట్టణ మైనార్టీ సెల్ మహిళ అధ్యక్షురాలు జరిన, యూత్ కాంగ్రెస్ నాయకులు కొటేష్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బా రెడ్డి, కొత్తగూడెం పట్టణ మైనార్టీ సెక్రెటరీ ఫైజుద్దీన్, కాంగ్రెస్ నాయకులు అంతోటి రాజు, రఘు నాథ్, నాగరాజు, కొలిపాక సత్యనారాయణ,గుంటి రాంచెందర్,సీతారాము లు,రాధ,పద్మ,రమణ,కనకమ్మ, మంగులు, తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**ఫారెస్ట్ అక్రమ దాడులు ఆపాలి**

**ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా**



**భద్రాచలం, అక్టోబర్ 9( మనం న్యూస్):** దుమ్ముగూడెం, ములకలపల్లి, దమ్మపేట మండలాలకు చెందిన ఆదివాసీలకు పోడు పట్టాలు ఇవ్వాలని భద్రాచలం పట్టణంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంబంధిత ఐటీడీఏ ముందు ధర్నా చేశారు. ఎన్నికలు లోపు పోడు భూములకు పట్టాలు ఇవ్వకుంటే రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడిస్తామని టిఏజిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పుల్లయ్య పేర్కొన్నారు. ములకలపల్లి, దమ్మపేట మండలాల్లో ఫారెస్ట్ అధికారులు పోడు సాగు చేస్తున్న ఆదివాసీల పైన దాడులు చేస్తున్నారని, వేసిన పంటలను పీకి వేశారని వారి మీద తక్షణమే కేసు పెట్టాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. సంబంధిత అధికారి ఏపీఓ డేవిడ్రాజు పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సున్నం గంగ, కొండపల్లి శ్రీధర్, మర్మం చంద్రయ్య, బి. రమేష్, ముదిగొండ రాంబాబు, యాస నరేష్, కాకా రమేష్, సోంది నరసింహారావు,గౌరీ నాగేశ్వరరావు, పాయం ధర్మయ్య, చంద్రకళ, కనకమ్మ, రామమ్మ ,శ్రీదేవి, ఇంకా తదితరులు పాల్గొన్నారు

## కల్యాణ లక్ష్మి చెక్కులు బతుకమ్మ చీరల పంపిణీ



**ఆళ్లపల్లి, అక్టోబర్ 9 (మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం దసరా పండుగకు కానుకగా ప్రతి ఆడపడుచుకు నూతన వస్త్రాలు అందించాలనే ఉద్దేశంతో ఈ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు అనంతరం మండల పరిధిలోని ఏడు కుటుంబాలకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వీరభద్రం, వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, డిటి అనూష, బిఆర్ఎస్ నాయకులు నరేడ్ల ప్రవీణ్, ఎండీ ఖయ్యూం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## డిఈఓ హామీతో మధ్యాహ్న భోజన వర్కర్ల సమ్మె విరమణ

**సెప్టెంబర్ వరకు పెండింగ్ బిల్స్**

**– వేతనాలు 3 రోజుల్లో అందిస్తాం : డిఈఓ**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 9 (మనంప్రతినిధి):** ఏఐటీయూసీ అనుబంధ మిడ్డే మిల్ వర్కర్స్ చేస్తున్న నిరవధిక సమ్మె 20 రోజులకు చేరుకున్న నేపథ్యంలో భద్రాద్రి జిల్లా ధర్నా చౌక్ వద్దకు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి వచ్చి ఆందోళన కారులతో మాట్లాడారు. సెప్టెంబర్ వరకు పెండింగ్ బిల్స్ – వేతనాలు మొత్తం బడ్జెట్ 3 రోజుల్లో వంట కార్మికుల అకౌంట్ లో జమ చూపిస్తాం అని హామీ ఇచ్చారు. డిఈఓ హామీ మేరకు వంట కార్మికులు సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ , మిడ్డేమిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసం పుష్పవతి , ఎస్ విజయలక్ష్మి తెలియచేసారు .

# ఖమ్మంలో తమిళనాడు ఎక్స్ ప్రెస్ కు హాల్ట్

– ఎంపీ వద్దిరాజు వినతికి స్పందన

**ఖమ్మం, అక్టోబర్, 10(మనం బ్యూరో) :** ఖమ్మం నుంచి తమిళనాడు వెళ్లే ప్రయాణికుల చిరకాల కోరిక నెరవేరింది. న్యూఢిల్లీ నుంచి మద్రాస్ వరకు నడిచే తమిళనాడు ఎక్స్ ప్రెస్ కు ఖమ్మం రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ సౌకర్యం కల్పించారు. ఈ మేరకు రైల్వే ఉన్నతాధికారుల నుంచి సంబంధిత స్టేషన్ కు ఉత్తర్వులు అందాయి. ఇప్పటి వరకు ఈ ట్రైన్ కు కేవలం విజయవాడ, వరంగల్ లో మాత్రమే హాల్టింగ్ ఉండేది. తాజాగా ఖమ్మం స్టేషన్ లో కూడా హాల్టింగ్ సౌకర్యం కల్పించారు. సోమవారం నుంచే ఈ సదుపాయం అమల్లోకి వచ్చింది. ఇటీవల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల సందర్భంగా రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఖమ్మంలో పలు రైళ్లు ఆపాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వినతిపత్రం అందజేశారు. ఖమ్మం పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రానైట్, ఇతర పరిశ్రమల్లో తమిళనాడు కు చెందిన కార్మికులు అధిక సంఖ్యలో పని చేస్తుంటారని, వీరు తమ గమ్యస్థానాలకు వెళ్లే క్రమంలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ సందర్భంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు తమిళనాడు ఎక్స్ ప్రెస్ ట్రైన్ ఇకపై ఖమ్మం లో ఆగనుంది.

**ఖమ్మం స్టేషన్ లో రైలు ఆగే సమయాలు**

మద్రాసు నుంచి న్యూఢిల్లీ వెళ్లే ట్రైన్ (12621) ప్రతి రోజు తెల్లవారుజామున గం. 5.24 ని. లకు చేరుకుని నిమిషం పాటు వేచి ఉండి 5.25 ని. లకు బయలుదేరుతుంది. ఢిల్లీ నుంచి మద్రాసు వెళ్లే ట్రైన్ (12622) ప్రతి రోజు రాత్రి గం. 8.54 ని. లకు చేరుకుని నిమిషం పాటు వేచి ఉండి 8.55 ని. లకు బయలుదేరుతుంది.



# కేటీఆర్ ని కలిసిన బిఆర్ఎస్ నేత కాసుల వెంకట్

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 9(మనం ప్రతినిధి) :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కొత్తగూడెం నియోజకవర్గ సీనియర్ బిఆర్ఎస్ నేత కాసుల వెంకట్ మర్యాదపూర్వకంగా కలిశారు, మహబూబాబాద్ జిల్లా తొర్రురు బిఆర్ఎస్ సభకు వచ్చిన కేటీఆర్ ని రాజ్య సభ సభ్యులు కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో వెంకట్ కలిశారు. బిఆర్ ఎస్ అభ్యర్థి వనమా విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ కోరారు. ఎంపీ రవిచంద్ర దిశా నిర్దేశనంలో కొత్తగూడెంలో పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీ తో గెలిపించుకుని పార్టీ అధినేత కేసీఆర్ కి బహుమతిగా ఇస్తామని కాసుల వెంకట్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ కవిత. ఎమ్మెల్యే శంకర్ నాయక్. కొత్తగూడెం బిఆర్ఎస్ యువజన నేత కాసుల సాయి చరణ్ పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలో పలువురిని పరామర్శించిన బాణోత్ మదన్ లాల్

**వైరా, అక్టోబర్ 9(మనం న్యూస్) :** వైరా మున్సిపాలిటీలో సోమవారం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ పర్యటించారు. ఈ సందర్భంగా ఐదో వార్డులో అనారోగ్యంతో బాధపడుతున్న వజినేపల్లి చక్రవర్తి భార్య వజినేపల్లి శశికళను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. గాంధీ చౌక్ లో రంగా సత్యనారాయణ భార్య రంగా వాసవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విషయం తెలుసుకున్న మదన్ లాల్ అక్కడికెళ్లి ఆమెను పరామర్శించారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త భూమాత కృష్ణమూర్తి ఇంటికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మద్దేల రవి, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వర రావు, ఐదో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, డాక్టర్ కాపా మురళీకృష్ణ ,హనుమకొండ రమేష్, దొంతేబోయన గోపి ,మిట్టపల్లి సత్యంబాబు ,నూకల వాసు ,మరికంటి శివ ,ఏదినూరి శ్రీనివాసరావు, కొణతాలపల్లి సుబ్బారావు, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, మూలా దుర్గాప్రసాద్, ఆదూరి ప్రేమ్ కుమార్ ,వేల్పుల నారాయణ, మణిదీప్ ,తోటకూర వీరబాబు,ఏలూరి నరసింహారావు ,అనుమోలు సైదులు ,చెర్రీ, శివ,వజినేపల్లి రవి పాల్గొన్నారు



# పలువురు కి నివాళి అర్పించిన మదన్ లాల్

**వైరా, అక్టోబర్ 9(మనం న్యూస్) :** వైరా మున్సిపాలిటీ లో సోమవారం వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ పర్యటించారు. వైరా పాత బస్టాండ్ పెట్రోల్ బంక్ సమీపంలో అనుమలు హరి చందన డెంగ్యూ వ్యాధితో మరణించిన విషయం తెలుసుకున్న మదన్ లాల్ అక్కడికెళ్లిన హరి చంద్ర భౌతిక ఖాయం వద్ద పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం హరి చందన కుటుంబ సభ్యులను మదన్ లాల్ ఓదార్చారు. నాలుగో వార్డ్ లో,మూడు ముంతల చంద్రమ్మ మరణించిన విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లిన చంద్రమ్మ కుటుంబ సభ్యుల పరామర్శించారు, బీసీ కాలనీ ఒకటో వార్డులో రేగళ్ల లక్ష్మయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం రేగళ్ల లక్ష్మయ్య కుమారుడు రేగళ్ల శ్రీనివాసరావును పరామర్శించారు . పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మద్దేల రవి, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వర రావు, ఐదో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, డాక్టర్ కాపా మురళీకృష్ణ ,హనుమకొండ రమేష్,వనమా చిన్ని, దొంతేబోయిన గోపి ,మిట్టపల్లి సత్యంబాబు,వజినేపల్లి చక్రవర్తి ,నూకల వాసు ,మరికంటి శివ ,ఏదినూరి శ్రీనివాసరావు, కొణతాలపల్లి సుబ్బారావు, బొగ్గులు శ్రీనివాస్ రెడ్డి, మూలా దుర్గాప్రసాద్, ఆదూరి ప్రేమ్ కుమార్ ,వేల్పుల నారాయణ, మణిదీప్ ,తోటకూర వీరబాబు, ఏలూరి నరసింహారావు ,అనుమోలు సైదులు ,చెర్రీ, సాయి, శివ, వజినేపల్లి రవి తదితరులు ఉన్నారు.



## ఈవిఎంల భద్రతకు కలెక్టర్ పరిశీలన



**ఖమ్మం, అక్టోబర్ 9(మనం న్యూస్) :** శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఇవిఎంల భద్రత, రిసెప్షన్ కేంద్ర ఏర్పాటుకు ఖమ్మం రూరల్ మండలం పోనేకల్లు లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, ఖమ్మం నగరంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ లను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్తో కలిసి సోమవారం పరిశీలించారు. ఇవిఎంల భద్రతకు గదులు, భద్రత దృష్ట్యా చేపట్టాల్సిన చర్యల గురించి పరిశీలించారు. రిసెప్షన్ కేంద్ర ఏర్పాటు, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ల ఏర్పాటుపై కళాశాలలను చుట్టూ తిరిగి పరిశీలించారు. బ్యారికేడ్ల ఏర్పాటు విషయమై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు డిసిపి ప్రసాద్ రావు, మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లేశ్వరి, ఏసీపీ లు గణేష్, బస్వారెడ్డి, ఎలక్షన్ డి టీ రవీందర్, అధికారులు తదితరులు ఉన్నారు.

## యస్బిఐటి కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహనా సదస్సు



**ఖమ్మం, అక్టోబర్ 9(మనం న్యూస్):** ఖమ్మం నగరంలోని యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ వారి ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ స్కిల్స్ మీద వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ఇంటర్వ్యూ, స్కిల్స్ విద్యార్థుల ఉద్యోగ ఎంపిక ప్రక్రియలో అత్యంత కీలకమైనదని, విద్యార్థులు దానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవటం ద్వారా ఎక్కువ ఉద్యోగాలు సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. యస్బిఐటిలో అత్యంత ప్లేస్మెంట్స్ ధ్యేయంగా వివిధ రకాల ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ రెగ్యులర్గా నిర్వహిస్తున్నామని తెలియచేశారు. సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ బి. ఆంటోని డిసౌజ ఈ ప్రోగ్రాంలో భాగంగా బాడీ ల్యాంగ్వేజ్, పాజిటివ్ థింకింగ్, రెసుమె బిల్డింగ్, హెచ్.ఆర్. ప్రతినిధులతో సంభాషణ, స్వీయ పరిచయం, ఇంటర్వ్యూ స్కిల్స్ మొదలగు వాటిపై విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి, ప్రిన్సిపల్ డాక్టర్ జి.రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అమిత్ బంధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ జె. రవీంద్రబాబు, డాక్టర్ యన్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## దళిత బంధు పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలి



**బూర్గంపాడు, అక్టోబర్ 9 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండలంలో దళిత బంధు పథకం ను పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ రాజారావుకి సిపిఎం నాయకులు వినతిపత్రం అందచేశారు. దళిత బంధు పథకానికి లబ్దిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తశారు. గృహలక్ష్మి పథకానికి అర్హత గల నిరుపేద కుటుంబాలందరికి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బయ్యా రాము ఎస్.కె. అబేదా సభ్యులు కె. నాగమణి నిమ్మల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని తప్పకుండా అమలు చేయాలి

## అధికారులకు అవగాహన కల్పించిన కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, అక్టోబర్ 9(మనం బ్యూరో) :** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూ.చ. తప్పకుండా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఎన్నికల షెడ్యూల్ విడుదల పై సమావేశం నిర్వహించి, ఎన్నికల ప్రవర్తన నియమావళి పై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, తక్షణమే మోడల్ కండక్ట్ ఆఫ్ కోడ్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని తెలిపారు. షెడ్యూల్ విడుదల తర్వాత 72 గంటలు అతిముఖ్యమని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్తులపై వాల్ రైటింగ్, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్లు తదితరాలన్నీ 24 గంటల లోపు, అన్ని పబ్లిక్ స్థలాల్లో ఉన్న వాటిని 48 గంటల్లో, ప్రయివేటులో ఉన్న వాటిని 72 గంటల లోపు తొలగించాలని ఆయన తెలిపారు. వెబ్సైట్ లో రాజకీయ నాయకుల ఫోటోలు తొలగించాలన్నారు. ప్రభుత్వ వాహనాలు రాజకీయ అవసరాలకు వాడరాదన్నారు. ప్రభుత్వ అతిథి గృహాలు, హెలీప్యాడ్, ప్రభుత్వ మైదానాలు ఫస్ట్ కమ్ ఫస్ట్ కి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయరాదని, ప్రగతిలో ఉన్న పనులు మాత్రమే చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రగతిలో ఉన్న, ఇంకనూ ప్రారొంభించని క్రొత్త పనుల జాబితా సమర్పించాలన్నారు. కొత్త పనులు చేపట్టుట, ప్రకటించటం చేయరాదని ఆయన తెలిపారు. సి విజిల్ పర్యవేక్షణ చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. విద్యా సంస్థలు, విద్యార్థులు, యువతకు సి విజిల్ యాప్ పై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఎన్నికల విధులు అత్యంత కీలకమని, ఏ దశలోనూ అలసత్వం వద్దని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఎస్డీసి, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు

# హరిప్రియకు తప్ప ఎవరికిచ్చినా గెలిపిస్తాం

## –గిరిజన సంఘం నేతలు ఉద్ఘాటన

**ఇల్లందు, అక్టోబర్ 09 (మనం న్యూస్):** ఇల్లందులో హరిప్రయకు తప్ప లంబాడీ సామాజిక వర్గంలో ఎవరికిచ్చినా గెలిపించుకుంటామని గిరిజన సంఘం నాయకులు మాలోతు శివ నాయక్, భూక్య రవి నాయక్ పేర్కొన్నారు. ఇల్లందులోని ప్రెస్క్లబ్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలోని గిరిజనేతర్ల ఓట్లు సుమారు ఒక లక్ష ఇరవై వేలు ఉన్నాయని, లంబాడీల ఓట్లు సుమారు 67 వేలు, కోయ సోదరుల ఓట్లు సుమారు 30 వేలు ఉన్నాయని తెలిపారు. కెసిఆర్ కేటీఆర్ స్పందించి హరిప్రియ ని మార్చి లంబాడి సామాజికవర్గంలో ఏ వ్యక్తికి ఇచ్చిన తాము దగ్గరుండి గెలిపిస్తామని పేర్కొన్నారు. ఐదేళ్ల లో హరిప్రియ ఎవరికి అందుబాటులో ఉండకపోవడం, ఎవరినీ కలుపుకోకపోవడం చేశారన్నారు. ఎంఎల్ఏ భర్త హర్సింగ్ నాయక్ ఆగడాలు అంతులేదని నియోజకవర్గ ప్రజా ప్రతినిధుల లెక్క చేయకుండా ఒట్టెద్దు పోకడలతో విసిగి పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్య కాలంలో దళితబంధు బిసి మైనార్టి లోన్లు గృహాలలక్ష్మి లబ్ది దారుల ఎంపికలో స్థానిక ప్రజాప్రతినిధులు పాత్ర లేకుండా నేనే రాజు నేనే మంత్రి అన్న చందంగా బిఆర్ ఎస్ పార్టీని నష్ట పరుస్తున్నారని అన్నారు. ఈ విషయంపై కేసీఆర్, కేటీఆర్ స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య వీరన్న నాయక్, ధన్సింగ్ నాయక్, రవి నాయక్, కిషన్ నాయక్, గోవింద్ నాయక్, శ్రీను నాయక్, ధర్మ తేజ్ నాయక్, ధరావత్ కృష్ణ నాయక్, బానోతు వీరు నాయక్, బాలకృష్ణ నాయక్, నర్సింగ్ నాయక్. తదితరులు పాల్గొన్నారు....




# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ప్రోగ్రాం

**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 9 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కన్వీనర్ నల్లంటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ప్రోగ్రాం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ అనేది కంప్యూటర్ భద్రతను ఉల్లంఘించేది అనే అర్థం కాదు, స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ అనేది జాతీయస్థాయి పోటీ ఇక్కడ మీరు మీ నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం లభిస్తుంది అని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు . మీ ప్రాజెక్ట్ గురించి చాలా స్పష్టంగా ఉండండి, మీరు మీ ఆలోచనను ప్రదర్శిస్తున్నప్పుడు చాలా నమ్మకంగా ఉండండి. హ్యాకథాన్లు సమస్య పరిష్కారానికి మరియు కొత్త ఆలోచనలను అభివృద్ధి చేయడానికి సాంకేతిక నేపథ్యం ఉన్న వ్యక్తులను ఒకచోట చేర్చుతాయి. హ్యాకథాన్లు పాల్గొనేవారు తమ ఐటి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి, వారి రంగంలో ఇతరులతో కలిసి పని చేయడానికి సహాయపడతాయి. కళాశాల డైరెక్టర్ చెన్నుపాటి విజయకుమార్ విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాజెక్ట్లు హ్యాకథాన్కు ముందు అమలు చేస్తున్నపుడు వారు తమ ప్రాజెక్ట్లు న్యాయమూర్తులకు ఎలా చూపించాలో ప్లాన్ చేసుకోవాలి. న్యాయనిర్ణేత బృందం మీ ప్రతిపాదిత ఆలోచన యొక్క నమూనా కోసం చూస్తున్నప్పటికీ మీరు మీ ఆలోచన వినియోగ సందర్భాలను కలిగి ఉంటే కనీసం రెండు సార్లు అమలు చేయడానికి ప్రయత్నించండి. మీరు మీ ప్రాజెక్ట్లు పూర్తిగా అమలు చేసినా, చేయకపోయినా, భారతదేశంలోని ఏదైనా భయంకరమైన సమస్యను పరిష్కరించడానికి మీ ఆలోచన బలంగా ఉండాలని తెలియజేసారు. ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కన్వీనర్ నల్లంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ అనేది మన దైనందిన జీవితంలో మనం ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడానికి విద్యార్థులకు వేదికను అందించడానికి మరియు తద్వారా ఉత్పత్తి ఆవిష్కరణల సంస్కృతిని మరియు సమస్య–పరిష్కార మనస్తత్వాన్ని పెంపొందించడానికి దేశవ్యాప్త చొరవ, నిర్దిష్ట, కొలవదగిన, సాధించగల,




సంబంధిత సమయ పరిమితి 2000ల మధ్య నుండి చివరి వరకు, హ్యాకథాన్లు మరింత విస్తృతంగా వ్యాపించాయి కంపెనీలు, వెంచర్ క్యాపిటలిస్టులు కొత్త సాఫ్ట్వేర్ టెక్నాలజీలను త్వరగా అభివృద్ధి చేయడానికి, ఆవిష్కరణలు, నిధుల కోసం కొత్త ప్రాంతాలను గుర్తించడానికి ఒక మార్గంగా ఎక్కువగా వీక్షించడం ప్రారంభించారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి ,అన్ని ఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించడం జరిగింది. విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## గులాబీ గూటికి చేరిన మడత దంపతులు



**ఇల్లందు, అక్టోబర్ 9(మనం న్యూస్) :** ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ దంపతులు గులాబీ కండువా కప్పుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్లో చేరారు. మహబూబాబాద్ జిల్లా తొర్రురు లో సోమవారం సాయంత్రం జరిగిన సభలో పాల్గొనేందుకు వచ్చిన కేటీఆర్ను మడత వెంకట్ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా పార్టీలోకి ఆయనను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 97 కుట్టు మిషన్లు మహిళలకు అందజేసిన కందాళ



**కూసుమంచి రూరల్, అక్టోబర్ 9 (మనం న్యూస్):** కూసుమంచి రైతువేధిక నందు రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సీఎం కేసీఆర్ మైనారిటీల కోసం అందించే 97 కుట్టుమిషలను మహిళమణులకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అందజేశారు. అనంతరం మైనార్టీ ఆర్థిక చేయుత 26 చెక్కులు 26 లక్షల రూపాయలను ఆయా లబ్ధిదారులకు స్వయంగా పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఇంటూరు శేఖర్, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ , పార్టీ మండల అధ్యక్షులు కార్యదర్శులు వేముల వీరయ్య , ఆసిఫ్ పాషా ,రామ సహాయం బాలకృష్ణారెడ్డి ,మల్లేడు వెంకటేశ్వరరావు ,చాట్ల పరశురాం , పిఎ ఓ శ్రీనివాసరెడ్డి ,మోరే ప్రశాంత్, జంగం రాములు, కొక్కరేని సీతారాములు ,కొక్కిరేణి వీరస్వామి , అంబాల శ్రీనివాస్, కొండ సత్యం, కిషన్ నాయక్, పుట్ట అంజయ్య ,కొమ్ము అశోక్, కొమ్ము వెంకటేష్, దోమల వెంకులు . పడిశాల గోపయ్య, పద్మ, వెంకటరెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు వత్య బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి మంజూరి పత్రాన్ని తిరస్కరించిన సర్పంచ్

### –ఎంపీడీవోకు రద్దు చేయాలని వినతి



**కారేపల్లి, అక్టోబరు 9 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గృహలక్ష్మి జాబితాలో సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్ తన పేరుపై మంజూరైన పత్రాన్ని తిరస్కరిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ కు గృహలక్ష్మి మంజూరి పత్రాన్ని అందజేశారు. ఇటీవల గృహలక్ష్మి లబ్ధిదారుల అర్హుల జాబితా ఎంపికలు పొరపాటున తన పేరు మీద గృహలక్ష్మి మంజూరైనదని, మరొకరికి ఇల్లు లేని అర్హులకు అందజేస్తే లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని అన్నారు. సర్పంచిగా పంచాయతీలో స్వార్థంగా సేవలు చేస్తున్నానని, తన పేరు మీద మంజూరైన గృహలక్ష్మి మరొక ఇల్లు లేని వారికి మంజూరు చేయాలని ఎంపీడీవోను కోరారు.

# గ్రంథాలయానికి స్థలం బహకరించిన బీరవల్లి శ్రీనివాసరావు

**కల్లూరు, అక్టోబర్ 09( మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు కమ్యూనిటీ, గ్రంథాలయాల నిర్మాణాలకు సుమారు 25 లక్షల రూపాయలు నిధులుమంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వ స్థలం ఉన్నచోట నిర్మాణాలు కొనసాగుతున్నాయి, స్థలం లేని చోట నిధులు అయితే మంజూరైనవి గాని నిర్మాణ పనులు మొదలు పెట్టలేదు. ఈ క్రమంలో మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామంలో ప్రభుత్వ స్థలాల కోసం పరిశీలిస్తున్నప్పటికీ అనువైన స్థలం దొరకలేదు. ఈ విషయాన్ని గ్రామస్తులు స్థానిక ఎంపీపీ బీరవల్లి రఘు దృష్టికి తీసుకువెళ్ళగా తన సోదరుడైన బీరవల్లి శ్రీనివాసరావుతో చర్చించగా ఆయన వెంటనే స్పందించి గ్రంథాలయం నిర్మాణం కోసం మూడు కుంటల స్థలాన్ని కొనుగోలు చేసి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీరవల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల పోటీ పరీక్షలకు ఉపయోగపడాలని ఉద్దేశంతో 4 లక్షల రూపాయలతో 3 కుంటల స్థలాన్ని గ్రంథాలయ నిర్మాణానికి ఇవ్వడం జరిగిందని అన్నారు. యర్రబోయిన పల్లి గ్రామంలో గ్రంథాలయం నిర్మించాలనేది 20 సంవత్సరాల నాటి చిరకాల వాంఛ.నా సంకల్పానికి ప్రస్తుతం ప్రభుత్వం చేయూతనందించటంతో కనీసం స్థలాన్ని ఇచ్చే అవకాశాన్ని నాకు కల్పించినందుకు నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గ్రామంలో ఎన్నో ఏళ్లగా మంచినీటి సౌకర్యం కోసం అవస్థ పడుతున్న సంఘటనలు చాలా చూశానని గ్రామస్తులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించడం కోసం ఆరు లక్షల రూపాయలతో మంచినీటి బావిని తవ్వించడం జరిగిందని అన్నారు. ప్రజల సౌకర్యార్థం నాకు చేతనైనంత సహాయం చేయటానికి ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. కార్యక్రమాను సందర్భంగా గ్రామస్తులు బీరవల్లి శ్రీనివాసరావు, ఝాన్సీ దంపతులను సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అమర్లపూడి సామ్రాజ్యం, జడ్పిటిసి కట్ట అజయ్ బాబు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు ,స్థానిక నాయకులు పుసులూరు శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ కొంగల లేహం, ఆత్మ డైరెక్టర్ నల్లగట్ల పంతులు, కొమ్మినేని నరసింహారావు, టీవీఎల్, కె.వి, తాళ్ల నారాయణ, తాళ్ల చిన్న రామకోటి, బీరవల్లి కృష్ణ,బీరవల్లి భీముడు, దోమ తొట్టి పుల్లయ్య, వాడపల్లి లాలు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# గాంధీనగర్ లో విస్తృతంగా 'ఇంటింటికి కాంగ్రెస్

**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 9(మనం న్యూస్):** పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్ రాజు అధ్యక్షతన సత్తుపల్లి పట్టణం గాంధీనగర్ లోని బూత్ నెంబర్ 189, 190 లో సోమవారం కాంగ్రెస్ నాయకులు గ్రామప్రజలతో మమేకమై గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ కార్డులను ప్రతి ఇంటికి అందజేశారు. దళితులకు, గిరిజనులకు, మైనార్టీలకు, వృద్ధులకు, విద్యార్థులకు, మహిళలకు, నిరుద్యోగులకు, ఉద్యోగులకు, బీదలకు, బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అభయ హస్తం 6 గ్యారంటీలను అమలుచేస్తుందని వచ్చే ఎన్నికలలో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు అలావత్ వెంకటేశ్వరరావు ,వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, హరి ప్రసాద్ రెడ్డి, మండల కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కనపర్తి కుమారి, పట్టణ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొంతు సరోజ, మైనార్టీ సెల్ అధ్యక్షులు మున్వర్ హుస్సేన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీను, రాయల కోటేశ్వరరావు, హరిప్రసాద్ రెడ్డి, బాల చెన్నరావు, జొన్నలగడ్డ జ్యోతి, మంగ, గుత్తా శరమ్మ , రాములమ్మ, దుర్గ, మాణిక్యం, సావిత్రి, ఇందిర, రాధ, మమతశ్రీ, రమ్యశ్రీ, దివ్యశ్రీ పాల్గొన్నారు.



# సత్తుపల్లి జిల్లా అంశం మా దృష్టిలో ఉంది

## ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

**సత్తుపల్లి, అక్టోబర్ 09(మనం న్యూస్) :** సత్తుపల్లిని జిల్లాగా ఏర్పాటు చేసే అంశం తమ దృష్టిలో ఉందని మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. సత్తుపల్లి పట్టణం, మండల పరిధిలోని 246 మంది గృహ లక్ష్మీ లబ్ధిదారులకు స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ నందు ఉత్తర్వులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను తెలుసుకొని వాటిని నెరవేర్చిన నాయకుడు కేసీఆర్ మాత్రమేనని ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన నేతలు ఎన్టీఆర్, కేసీఆర్ అని ఆయన అన్నారు.. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశామని మున్సిపాలిటీలో కూడా అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని అన్ని కులాల వారికి వారి అవసరాల దృష్ట్యా కులాల కమ్యూనిటీ హాల్ను కేటాయించామని తెలిపారు.ఎన్నికల రణ రంగానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో మరొక్కసారి ప్రజలంతా ఆశీర్వదించి కేసీఆర్ని మూడవసారి ముఖ్యమంత్రిగా నన్ను నాలుగో సారి శాసనసభ్యుడుగా దీవించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎంపీపీ దద్దాయమావతి శంకర్రావు, బీఆర్ఎస్ పట్టణం అధ్యక్షులు మోనార్క్ రఫీ, బీ ఆర్ యస్ మండల అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు పలువురు ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు....



# మడుపల్లి పార్క్ కి శంకుస్థాపన

**మధిర, అక్టోబర్ 9 (మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి 7వ వార్డులో రైతువేదిక ఎదురుగా వున్న స్థలంలో సోమ వారం పార్క్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన 7వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమం లోబి ఆర్ ఎస్ కార్యదర్శి తలారి శేఖర్, బి ఆర్ ఎస్ నాయకులు గొర్రెముచ్చు.యేసు, కొనకాల.వెంకటేశ్వర్లు, పారా. శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల కోడ్ సాకుతో రైతు రుణమాఫీ ఆపవద్దు



**మధిర, అక్టోబర్ 9(మనం న్యూస్):**ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని రైతులకు రుణమాఫీ ఆపవద్దని వెంటనే పూర్తి చేయాలని మధిర మండలం లో ప్రభుత్వాన్ని రైతు సంఘం జిల్లా నాయకులు మందా సైదులు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల కంటే ముందు రైతులకి ఇచ్చిన హామీని నేటికీ పూర్తి చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. అయినప్పటికీ రైతాంగం తమ రుణాలు లక్ష రూపాయలు రద్దు అవుతాయని ఆశగా ఎదురుచూస్తున్నారని వారి ఆశలను అడియాసలు చేయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం అఖిల భారత స్థాయిలో రైతు కమిటీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మధిర మండల రైతులు పాల్గొన్నారు.

# పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్



**మధిర, అక్టోబర్ 9 (మనం న్యూస్):** మధిర మండలం దెందుకూరు గ్రామ పంచాయితీ లో సోమవారం పంచాయతీ భవనాన్ని ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచి కోట విజయ విజయ శాంతి వెంకటకృష్ణ,మధిర మండల బిఆర్ఎస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సత్తుపల్లి లో ఎన్నికల కోడ్ అమలు

**సత్తుపల్లి అక్టోబర్ 09(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నయాగరా మోగిన వేళ తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30 వ తారీకు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో వివిధ శాఖల్లో ప్రత్యేక అధికారులు నియమకాలతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు విగ్రహాలకు ముసుగు ధరించి ఎన్నికల కోడ్ను ప్రతిష్టంగా అమలపరుస్తున్నారు. సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల అధికారులు, సోమవారం నుంచి ప్రత్యేక పాలన దృష్ట్యా ప్రభుత్వ ఉన్నతాధికారులందరూ ఎన్నికల నిమావాలని అనుసరించాల్సి ఉంది.



# అమలులోకి ఎన్నికల కోడ్

## – ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగింపు

**ఏన్కూరు, అక్టోబర్ 9(మనం న్యూస్):** ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం, వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎన్నికల కోడ్ అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఏన్కూరు ప్రధాన సెంటర్ తోపాటు పలుచోట్ల ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను, బ్యానర్ లను అధికారులు తొలగిస్తున్నారు. గ్రామాల్లో కూడా ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు సహకరించాలని అధికారులు కోరుతున్నారు. ఎలాంటి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయరాదన్నారు. ప్రభుత్వ భవనాల్లో సమావేశాలు నిర్వహించరాదని, ప్రభుత్వ వాహనాలను ఉపయోగించరాదని తహసీల్దార్ సిహెచ్.శేషగిరిరావు కోరారు.



# విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

– ప్రతి గుడ్డుకు లెక్క ఉండాలి



**కారేపల్లి, అక్టోబరు 9 (మనం న్యూస్):** అంగన్వాడి ఉపాధ్యాయులు విధుల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని సిడిపిఓ దయామని అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు పంపిణీ చేసే గుడ్ల పంపిణీ విషయంలో లెక్క తప్పితే సంబంధిత అంగన్వాడీ టీచర్లపై నెల జీతం కోత విధిస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ విషయంలో అధికారుల ఆదేశానుసారం తప్పనిసరిగా విధులు నిర్వహించాల్సిందేనని తెలిపారు. గ్రామాల్లో తల్లుల ఇళ్లకు వెళ్లి గుడ్ల పంపిణీ నిర్వహించాలని, లబ్ధిదారులకు సంబంధించి తన వద్ద సమాచారం ఉందని తప్పుడు సమాచారం అందితే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.సింగరేణి మండలంలో సమ్మె కాలంలో అంగన్వాడీ టీచర్లకు పది రోజుల వేతనం బిల్లులు చేయలేదని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను సమయపాలన కనుగుణంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చిన కారణంగా ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాల్సిన అవసరం లేదని సంబంధిత పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలోనే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వాట్సాప్ గ్రూపులో కొందరు మెసేజ్ లు పెట్టడం సరికాదని జిల్లా అధికారుల ఆదేశానుసారం నేను పని చేస్తున్నానని నా పరిధిలో నిబంధనలు కనుగుణంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం ప్రజలకు తోడుగా, నీడగా ఉంటా..

..ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు



**పాల్వంచ, అక్టోబర్ 9 (మనం న్యూస్):** కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి తోడు నీడగా ఉంటానని శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో 2 కోట్ల రూ:ల వ్యయంతో మంజూరు అయినా టౌన్ హాల్ కు శంకుస్థాపన, ఐ టి సి సౌజన్యంతో 1 కోటి రూ:ల వ్యయంతో నిర్మించిన డిజిటల్ లైబ్రరీని వనమా ప్రారంభించారు. పాల్వంచ మండలం పరిధిలోని 968మంది లబ్ధిదారులకు, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 211 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ కొత్తగూడెం ప్రజలు తనకు దేవుళ్ళన,తన తుది శ్వాస వరకు పనిచేస్తానన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా తన అభివృద్దె కన పడుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా కెసీఆర్ ను ఎం.ఎల్ .ఏ గా తనను ఆశీర్వదించాలని వనమా అన్నారు. ఈ కార్యక్రమాల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల, శ్రీనివాసరావు, ఐ టి సి అధికారి చంగల్ రావు, మున్సిపల్ కమిషనర్ ఏ. స్వామి, ఆర్ అండ్ బి, డి ఈ. నాగేశ్వరరావు,ఎంపీడీవో అప్పారావు, డి ఈ మురళి, జడ్పిటిసి, బరిపాటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కిలారు నాగేశ్వరరావు, సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్యా రాంబాబు, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎస్.వి.ఆర్.కె ఆచార్యులు, మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్మూర్తి, పూసల విశ్వనాథం, నాయకులు ముత్యాల వీరభద్ర రావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బండి చిన్న వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, కాల్వ ప్రకాశరావు, దారా చిరంజీవి,ముత్యాల ప్రవీణ్,మరియు నవభారత్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల కోడ్ వేళ మంత్రి హడావుడి శంకుస్థాపనలు

**శంకుస్థాపనలు చేసి మరో మారు మోసం చేశారు**
**భద్రాచలంలో ఓట్ల రాజకీయాలు తప్ప, అభివృద్ధి పనులు శూన్యం**



**భద్రాచలం, అక్టోబర్ 9(మనం న్యూస్):** ఖమ్మం మున్నేరు వాగు పొంగితే హడావుడిగా 690 కోట్లు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించుకున్న మంత్రి పువ్వాడకు భద్రాచలం గోదావరి వరద బాధితులు కనిపించడం లేదా అని భద్రాచలం శాసనసభ్యులు, అధ్యక్షులు పొదెం వీరయ్య విమర్శించారు. సోమవారం భద్రాచలంలో జిల్లా మంత్రి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఒకటి, రెండు గంటల్లో ఎన్నికల కోడ్ విడుదలవుతుందనగా అభివృద్ధి పేరుతో చేసిన శంకుస్థాపనలపై భద్రాచలం శాసన సభ్యులు పొదెం వీరయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసే భద్రాచలం ప్రజలను మోసం చేసే ఎత్తుగడలో భాగంగానే మంత్రి శంకుస్థాపనలకు వచ్చారని, కేవలం శిలాఫలకాలు పెట్టి శంకుస్థాపనలు చేస్తే పనులు పూర్తవుతాయా, పనులు ప్రారంభానికి కావలసిన నిధుల కేటాయింపు జరగలేదు, పనులు చేయడానికి టెండర్లకు పిలవకుండా పనులు ఎలా జరుగుతాయి అని విమర్శించారు. 100 కోట్లు, 1000 కోట్లు అని చెప్పి భద్రాచలం ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తే, అవ్వని పనులకు శంకుస్థాపనలు చేయటానికి మంత్రులు బయలుదేరారని విమర్శించారు. ఖమ్మంలో మున్నేరు వాగు పొంగి అక్కడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటే జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హుటాహుటిన ప్రభుత్వంతో చర్చలు జరిపి 690 కోట్లు మున్నేరు సైడ్ వాల్ నిర్మాణం కోసం మంజూరు చేయించుకున్నారు. భద్రాచల నియోజకవర్గ ప్రజలు ప్రతి ఏడు గోదావరి వరదలతో ఇబ్బందులు పడుతున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళ్ళకు ఎందుకు కనిపించడం లేదని విమర్శించారు. మున్నేరు వరద బాధితులకు ఒక న్యాయం, భద్రాచలం గోదావరి వరద బాధితులకు ఒక న్యాయమా, మంత్రి పువ్వాడ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. భద్రాచలం ప్రజలను మొన్నటి వరకు నిపుణుల కమిటీ పేరు చెప్పి మోసం చేశారని, ఇప్పుడు ఎన్నికల కోడ్ సమీపిస్తున్న వేళ శిలాఫలకాలు శంకుస్థాపనలు చేసి ఈ ప్రాంతానికి ఏదో చేసేసినట్టుగా ప్రజలను ఓట్లు అడగటానికి సిద్ధమయ్యారని విమర్శించారు. భద్రాచలం ప్రజలు జ్ఞానవంతులు, విజ్ఞులని, మీ మోసపూరిత నాటకాలతో, మాయ మాటలతో ఇక్కడి ప్రజలను ఇంక మీరు మభ్యపెట్టలేరని, రానున్న ఎన్నికల్లో ఓటమి ఆయుధం ద్వారా మాయమాటలు చెప్పిన మీ నాలుకలను తెగ నరకడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

## ఆత్కూర్ చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా పోలీసులు తనిఖీలు
## పట్టుబడిన 17,20,000 రూపాయలు



**మధిర, అక్టోబర్ 9 (మనం న్యూస్):** ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన మొదటి రోజు ఆత్కూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద రూరల్ ఎస్సై రఫీ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.దీనిలోని భాగంగా మొదటి రోజైన సోమవారం ఒక కారులో 12 లక్షల 65 వేల రూపాయలు పట్టుకోవడం జరిగిందని, అదేవిధంగా మరో కార్లో 460000 పట్టుకోవడం జరిగిందని రూరల్ ఎస్ఐ రఫీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వచ్చినందువలన వ్యాపారస్తులు, ప్రజలు మీరు తీసుకువచ్చే డబ్బులకి తప్పనిసరిగా పత్రాలు ఉండాలని లేని పక్షంలో సీజ్ చేయటం జరుగుతుందని తెలిపారు.

## బిఆర్ఎస్‌కు భారీగా రాజీనామాలు

**బూర్గంపహడ్, అక్టోబర్ 9 (మనం న్యూస్):**
బూర్గంపహడ్ మండల పరిధిలోని పినపాక పట్టినగర్ గ్రామస్తులు బిఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 2015 నుండి టీఆర్ఎస్‌లో ఉన్నామని, అయినా తమకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న జిల్లా స్థాయి, మండల నాయకులు తమ గ్రామంపై వివక్ష చూపుతున్నారని, దళితబంధు, బి.సి. బందు, అభివృద్ధి నిధులు విషయంలో తమను పట్టించుకోవడం లేదని, అందుకే మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నమని సర్పంచ్ బి పరమేశ్వరి, ఎంపిటిసి తోటమళ సరిత తెలిపారు.

## విజయవంతమైన నేత్ర వైద్య శిబిరం




**భద్రాచలం, అక్టోబర్ 9( మనం న్యూస్) :** భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు రోడ్డులో గల ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని భద్రాచలం లోని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఈటె ఉదయ్ రిబ్బను కత్తిరించి కంటి పరీక్షలను ప్రారంభించారు. అనంతరం శరత్ మాక్సిజన్ కంటి ఆసుపత్రి వరంగల్ వారిచే పరీక్షలు నిర్వహించి, క్యాటరాక్టు కలిగిన వారిని గుర్తించి వాహనంలో వరంగల్ కు తరలించారు. వీరిని రేపు ఆపరేషన్లు నిర్వహించి అనంతరం తిరిగి భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ కార్యాలయం వద్ద దింపుతారు.వీరికి ఉచిత వైద్యము,ఉచితంగా మందులు, రవాణా వసతి సౌకర్యం కూడా కల్పిస్తారు.ముందుగా వైద్యులు డాక్టర్ ఈటె ఉదయ్ మాట్లాడుతూ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున అభినందించారు. అలాగే అనేకమందికి కంటిచూపు ప్రసాదించినందుకు వరంగల్ మ్యాక్సీవిజన్ ఆసుపత్రికి వారి సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమం అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి.. గౌరవ అధ్యక్షులు వై మంగయ్య, నాయకులు సుబ్బయ్య చౌదరి, కిషన్ రావు, టి శివ ప్రసాద్, అక్కయ్య, ఎస్ రాజబాబు, డి వెంకటేశ్వర్లు, వీ రంగయ్య, రమణారావు, జీవీ రమణ. బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ బ్యాచ్ సెక్యూరిటీ జమేదార్ల పునఃశ్చరణ శిక్షణా తరగతుల ప్రారంభం

**– చీఫ్ సెక్యూరిటీ అధికారి శశిధర్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 9 (మనం ప్రతినిధి):** యస్ అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్, కార్పోరేట్లో 10వ బ్యాచ్ సెక్యూరిటీ జమేదార్ల పునఃశ్చరణ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి , చీఫ్ సెక్యూరిటీ అధికారి సి. శశిధర్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రతి యూనిఫాం సిబ్బందికి శిక్షణ అనేది ముఖ్యమని, శిక్షణా కార్యక్రమాల ద్వారా మానసిక, శారీరక ధారుద్యం, వృత్తి నైపుణ్యం మెరుగు పడుతుందని, నేటి కాలంలో సెక్యూరిటీ అంతా నూతన సాంకేతిక పరికరాలతో ముడి పడి ఉన్నదని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరికీ సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన ఉన్నపుడే శక్తి సామర్థ్యాలను పెంపొందించుకుంటూ, మెరుగైన వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వహించగలమని, మంచి ఆహారపు అలవాట్లు పెంపొందించుకుంటూ, మంచి ఆరోగ్యంతో సమాజములో అందరికీ ఆదర్శంగా జీవితాన్ని గడుపుతూ యస్ అండ్ పిసి విభాగానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.జె. వేణుమాధవ్, ఎస్వో టూ జి.యం. (సెక్యూరిటీ) మాట్లాడుతూ, సెక్యూరిటీ సిబ్బంది నిర్వహించే విధులతో ఉన్నత యాజమాన్యం సంతృప్తిగా ఉందని, దీనిని ఇలాగే కొనసాగిస్తూ, నూతన విజ్ఞానాన్ని పునికి పుచ్చుకుని, అధునాతన సాంకేతిక విజ్ఞానముతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులను కాపాడాలని కోరారు. యం.డి. జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ అధికారి గారు మాట్లాడుతూ, సెక్యూరిటీ సిబ్బందికి బేసిక్ ట్రైనింగ్, రిఫ్రెషర్ ట్రైనింగ్, ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్, అన్ ఆర్ముడ్ కంబాట్ ట్రైనింగ్, ట్రాఫిక్ కంట్రోల్, ఇంటెలిజెన్స్ విభాగాల్లో శిక్షణనివ్వడం జరుగుతుందని, దానిలో భాగంగా, రిఫ్రెషర్ ట్రైనింగ్ లో పి.టి., డ్రిల్,



మరియు సెక్యూరిటీ ఆపరేషన్స్ మూడు విభాగాల్లో శిక్షణ నివ్వడం జరుగుతుందని, శారీరక, మానసిక ధారుద్యం కొరకు పి.టి., డ్రిల్, మరియు సెక్యూరిటీ ఆపరేషన్స్ లో బోధన ద్వారా సెక్యూరిటీకి సంబంధించిన విధులలో నూతన సాంకేతిక విజ్ఞానాన్ని తెలుసుకుని, సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు దోహదపడుతుందని తెలియజేశారు. కె. సత్యనారాయణ, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్ వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో యన్.వి. రమణ, కార్పోరేట్ జూనియర్ ఇన్ స్పెక్టర్, జమేదార్లు, అన్ని ఏరియాలు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో పలు కుటుంబాలు చేరిక

**...పార్టీలోకి ఆహ్వానించిన జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య**

**ఇల్లందు, అక్టోబర్ 09 (మనం న్యూస్):** ఇల్లందు మండల పరిధిలోని ఉబెల్లి దండ గుండాల గ్రామాలకు చెందిన 165 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పులిసైదులు అధ్యక్షతన జరిగిన సభలో కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకం ద్వారా భూస్వాములకు లాభం చేకూరుతుందే తప్ప చిన్న సన్నకారు రైతులకు మాత్రం ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. నిజంగా రైతు మెలుకోరుకునే ప్రభుత్వమే అయితే పండించిన పంటకు గిట్టుబాటు ధర,విపత్తుల కారణంగా పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందజేసి ఆదుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు మాత్రం హామీలు ఇవ్వడంలో గొప్ప, ఆచరణలో మాత్రం దిబ్బ అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్,చైర్మన్.అనసూర్య,పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియెలు,మండల ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్,సర్పంచులు కల్తీ పద్మ, పాయం స్వాతి,తాటి చుక్కమ్మ,పాయం లలిత,ఎంపీటీసీ మండల రాము,పూనెం సురేందర్,పాయం కృష్ణప్రసాద్,మాజీ ఎంపీపీ



వెంకటమ్మ,వార్డు మెంబర్లు మచ్చ సమ్మక్క,చీమల బక్కయ్య, కల్తీ రాంబాబు,మహిళా నాయకురాలు బానోత్ శారద, కాంగ్రెస్ పార్టీ నేతలు మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,చిల్లా శ్రీనివాస రావు,కోరం సురేందర్,ఐలయ్య,నెల్లూరి సైదులు,తాటి బిక్షం, ముక్తి కృష్ణ, కాకటి భార్గవ్,ఆముదాల ప్రసాద్, రావూరి సతీష్,ప్రసన్న కుమార్ యాదవ్,బక్కతట్ల వెంకన్న,పాయం ఆంజనేయులు,యువజన నాయకుడు శ్రీకాంత్,గ్రామ పెద్దలు మచ్చ లక్ష్మి నారాయణ,కల్తీ స్వామి,ఈసం భాస్కర్,చీమల శివ,చీమల కృష్ణమూర్తి, మాడే జగ్గయ్య,చీమల పొట్టెయ్య,తదితరులు పాల్గొన్నారు..

## రుద్రంపూర్ లో డిపార్ట్మెంటల్ హాకీ క్రీడా పోటీలు

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 9 (మనంప్రతినిధి):** కొత్తగూడెం ఏరియాలో 2023–24 సంవత్సరానికి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యు పి ఎస్ అండ్ జిఎ) స్పోర్ట్స్ లో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ రుద్రంపూర్లో డిపార్ట్మెంటల్ హాకీ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా ఎస్.ఓ.టు జిఎం మరియు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యు పి ఎస్ అండ్ జిఎ) వైస్ ప్రెసిడెంట్ జీ.వి.కోటిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోటీలలో పాల్గొన్నవారు క్రీడాస్ఫూర్తితో మరియు స్నేహపూర్వక పాల్గొని క్రీడలను ఆడాలని ఎటువంటి దెబ్బలు తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ, ఆటను ఆడాలని తెలియజేశారు. మరి ముఖ్యంగా కంపెనీ లెవెల్ మరియు కోల్ ఇండియా లెవెల్ లో జరుగు హాకీ టోర్నమెంట్ పోటీలలో పాల్గొని కొత్తగూడెం ఏరియాకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా



తెలియజేయడం జరిగింది. డిపార్ట్మెంటల్ హాకీ పోటీలో సెవెన్ గ్రూపు ఫైవ్ గ్రూపు పై 3–1 గోల్స్ నిష్పత్తిలో గెలుపు సాధించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ మజ్జి. మురళి, యూనియన్ ప్రతినిధులు టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, స్పోర్ట్స్ సమన్వయకర్త కొత్తగూడెం ఏరియా సిహెచ్.సాగర్, జనరల్ కెప్టెన్ రాజశేఖర్, బన్ను, శ్రీనివాస్ రెడ్డి, నిమ్మల రాజు, గౌస్, ప్రేమ్, మహేష్ మరియు ఇతర క్రీడా సభ్యులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డుపై దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతొ నిరసన

**ఇల్లందు, అక్టోబర్ 09 (మనం న్యూస్):** ఇల్లందు ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ ఆధ్వర్యంలో ఆర్జీ–3 సేక్యూరిటి గార్డు పై దాడికి నిరసనగా సోమవారం నాడు సేక్యూరిటి ఆఫీస్ ముందు గార్డులు నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా ఫిట్ సహయ కార్యదర్శి దాట్లవేంకటేశ్వర్లు, మాట్లాడుతూ ఆర్జీ–3 జీఎం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సేక్యూరిటి గార్డు ఐ. నాగయ్య. పై బిఆర్ఎస్ లడనాపూర్ సర్పంచ్ భర్త బడికెల శ్రీనివాస్ అతని అనుచరులతొ కలిసి దాడి చేసి గాయపరిచారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దాడికి పాల్పడిన బడికెల శ్రీనివాస్ అతని అనుచరులను శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎఐటియుసి ఆద్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా సేక్యూరిటి గార్డులను చైతన్య పరిచి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తమ్మిడి కామరాజు,ఎస్ శ్రీనివాస్, ఎస్ రవి,




బిందాలాల్,అన్వర్, పవన్ కుమార్, ఆర్ శ్రీనివాస్, భాస్కర్, రాంచందర్ రెడ్డి,ఎల్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ఎరుకల యుద్ధ భేరి

**తెలంగాణ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడా విజయ్ కుమార్**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎమ్మెల్సీ కుంభా రవిబాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన మేడా**



**ఖమ్మం, అక్టోబర్ 9(మనం న్యూస్) :** ఈ నెల ఆఖరికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎస్టీ నియోజకవర్గాల్లో భాగమైన వైరా నియోజకవర్గంలో ఎరుకల యుద్ధ భేరి సభ జరుగుతుందని ఈ సభకు తెలంగాణ రాష్ట్రం లో భాగమైన అన్ని జిల్లాల నుంచి ఎరుకల జాతి ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడా విజయ్ కుమార్ కోరారు. కోన్ని సంవత్సరాల నుండి మాయ మాటలతో ఎరుకుల కులస్తులను అన్ని రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయన్నారు. ఎరుకల కులస్తులు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని , రాజకీయంగా ఎలాంటి అవకాశాలు కల్పించలేదని , ఎరుకల కులానికి ఏకలవ్య భవనం నేటికీ పూర్తి కాలేదని, రాష్ట్రంలో 12600 గ్రామాలలో పట్టణాలలో ఉన్న ఎరుకల కులానికి ఒక్క రూపాయి కూడా తెలంగాణ ప్రభుత్వంలో లబ్ధి చేకూరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఎలక్షన్ల సమయంలో ఓట్ల కోసం మరొక్కసారి ఎరుకల కులాన్ని మోసం చేయడం కోసం అన్ని రాజకీయ పార్టీలు సిద్ధమయ్యాయన్నారు. ఎరుకల యుద్ధ భేరికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు , మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ , నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ వ్యవస్థపాక అధ్యక్షుడు మానుపాట నవీన్ , తెలంగాణ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉషా కిరణ్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సభకు ఎరుకల జాతి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మేడా కోరారు.

### కొత్త పత్తి ముహూర్తపు కాంటాను ప్రారంభించిన ఏఎంసి ఛైర్మన్ దోరేపల్లి శ్వేత



**ఖమ్మం, అక్టోబర్ 9(మనం న్యూస్) :** ముత్తగూడెం గ్రామానికి చెందిన రైతు చిన్న లాలయ్య తాను పండించిన కొత్త పత్తిని ఖమ్మం గ్రేయిన్ మార్కెట్‌లొరి మాటేటి నిత్య కమిషన్ మర్చంట్ వారి వద్దకు తీసుకురాగా ఆ పత్తి ముహూర్తపు కాంటాను మార్కెట్ చైర్మన్ శ్వేతా ప్రారంభించారు. ఈ కార్యక్రమములో దిగుమతి శాఖ మాజీ కార్యదర్శి మాటేటి రామారావు , మాటేటి కిరణ్ కుమార్, ఖరీదు దారుడు సతీష్, దొంగరి రాము, అమరనాథ్, నారాయణ, కోటి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## కాన్షీరాం 17వ వర్ధంతి వేడుకలు



**ఖమ్మం, అక్టోబర్ 9(మనం న్యూస్):** నగరంలో సోమవారం రమణ గుట్ట ప్రాంతంలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు, బామ్‌సెప్ సృష్టికర్త కాన్షీరాం 17 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా బీఎస్పీ ఖమ్మం జిల్లా ఇంఛార్జి మట్టే గురుమూర్తి మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికార సృష్టికర్త భారత దేశ పోరాటయోధుడు గొప్ప రాజకీయ దర్శానికుడు కాన్షీరాం బహుజనులకు రాజ్యాధికారం కావాలని ఈ దేశాన్ని పరిపాలించడమే మా అంతిమ లక్ష్యమని బిఎస్పిని స్థాపించారని తెలిపారు. ఒక బహుజన మహిళను ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసి అంబేద్కర్ ఆశయాలను ప్రాక్టికల్ గా నిరూపించిన గొప్ప మహానుభావుడు మాన్యవర్ కాన్షీరాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ కరీం, మాధవరావు , నాగేశ్వరరావు , కిరణ్ కుమార్ , మిత్ర సాహూ బీసీ వీరస్వామి , వినాయక రావు , సంజీవరావు , సునీత, భవాని , ప్రవీణ , శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## బహుజన రాజ్య దార్శనికుడు కాన్షిరాం



**ఖమ్మం, అక్టోబర్ 9(మనం న్యూస్):** బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి , వారి సంక్షేమానికి , వారి సాధికారతకు బహుజన రాజ్యమే అంతిమ పరిష్కారమని గ్రహించి , తన జీవిత కాలంలోనే దానిని సార్ధకత చేసుకున్న దార్శనీకుడు మాన్య శ్రీ కాన్షిరామ్ అని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు భద్రు నాయక్ , ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ షేక్. నజీమా కొనియాడారు . సోమవారం ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కార్యాలయంలో ఐక్యవేదిక కో – కన్వీనర్ ఉపేంద్ర బాయి అధ్యక్షతన జరిగిన కాన్షిరాం వర్ధంతి కార్యక్రమంలో వారు మాట్లాడారు . అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి , తన చివరి శ్వాస వరకు కృషి చేశారని వివరించారు . ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ ఉపాధ్యక్షుడు జంపా నాయక్ , కార్యదర్శి కోటేష్ నాయక్ , ఐక్యవేదిక కో – కన్వీనర్లు అబ్దుల్ రెహమాన్ , జంగిపల్లి రవి , ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు సురభి నాయక్ , వెంకటేష్ నాయక్ , మదన్ నాయక్ , రవీందర్ నాయక్ , వీరన్న నాయక్ , శ్రీనివాస నాయక్ , నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మహబూబాబాద్

## ఆరు... కలిసొచ్చిన నెంబర్

## ఆశాల సమస్యలు పరిష్కరించాలి



**గార్ల, అక్టోబర్ 09(మనం న్యూస్):** గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న ఆశ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం స్పందించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్ లాల్,న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు లు డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 14వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్ లో ఆశా లు చేపట్టిన నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.కరోనా లాంటి ప్రాణాంతక మహమ్మారి విజృంభించి ప్రపంచ దేశాలు తలకిందులైన ఆశాలు మొక్కవోని ధైర్యంతో విధులు నిర్వహించారని అ సమయంలో వారికి రావాల్సిన బిల్లులను సైతం ప్రభుత్వం ఇవ్వకపోవడం ప్రభుత్వానికి ఆశా లపై ఉన్న చిత్తశుద్ధి ని తెలుపుతుందని విమర్శించారు. 18 ఏండ్లు గా వైద్య అరోగ్య శాఖలో ఎంతో కష్టపడి వైద్య సేవలు అందిస్తున్న ఆశా లకు నెల సరి కనీస వేతనం ఇవ్వకపోవడం దారుణ మని అందోళన వ్యక్తం చేశారు.గర్భిణీ లు,బాలింతలు, చిన్న పిల్లలు, ఇతర ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని కఠోరమైన శ్రమను చేస్తున్న ఆశాల సమస్యల పై ప్రభుత్వం చిన్నచూపు చూడకుండా వైద్య అరోగ్య శాఖ మంత్రి, అధికారులు చర్చలకు పిలిచి డిమాండ్ లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల అశాల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె కు పూర్తి స్థాయిలో మద్దతు తెలుపు తున్నట్లు ప్రకటించారు.మద్దతు తెలిపిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సిపిఐ, ఎన్ డి,కాంగ్రెస్ నాయకులు టి.కృష్ణగౌడ్,కె.రామకృష్ణ,సుందర్ తదితరులు ఉన్నారు. సమ్మెలో యూనియన్ నాయకులు పి.రమాదేవి, ఉమాదేవి,పుష్ప, యం.రమణ,నమ్మి, ఆశా దేవి,విజయలక్ష్మి, సుజాత, కౌసల్య తదితరులు ఉన్నారు.

## బేడ బుడగ జంగాలకు దళిత బంధు ప్రకటించాలి



**తొర్రూరు, అక్టోబర్ 9( మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బేడ బుడగ జంగాలకు ప్రత్యేక దళిత బంధు ప్రకటించాలని ఆల్ ఇండియా బేడ బుడగ జంగం వెల్ఫేర్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి తూర్పాటి పాండు కోరారు. మండలంలోని వెలికట్ట శివారులో సోమవారం జరిగిన బిఆర్ఎస్ బహిరంగ సభ కు ముఖ్యఅతిథిగా హాజరైన ఐటి శాఖ మంత్రి కేటీఆర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ ఎస్సీ 59 కులాల్లో 3వ వంతు ఉన్న బేడ బుడగ జంగాల కులస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని,బేడ బుడగ జంగాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎస్సీలో మూడవ వంతు జనాభా కలిగి ఉన్న తమకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించాలని, రాజకీయపరంగా వెనుకబడి ఉన్న జంగాలకు నామినేట్ పదవులు ఇవ్వాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకే బేడ బుడగ జంగాలు మద్దతు ఉండి పాలకుర్తి నియోజకవర్గం లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ముత్తయ్య,నరసింహులు, విఠల్, రాములు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష పార్టీ నాయకుల అరెస్టు ప్రజాస్వామ్య విరుద్ధం

### బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్



**పెద్దవంగర, అక్టోబర్ 9, (మనం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ పట్టణ కేంద్రంలో జరిగే బహిరంగ సభకు కేటీఆర్ వస్తున్నారనే నేపథ్యంలో బిజెపి నాయకులను అరెస్టు చేయడం ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము అన్నారు. సోమవారం పెద్దవంగర మండలంలోని బిజెపి నాయకులు తొర్రూర్ లో జరిగే సభకు ప్రతిపక్షాలు అడ్డుపడతాయనే నెపంతో అధికార బలంతో అనగాదొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని అరెస్ట్ అయిన సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్ హెచ్చరించారు, పార్టీ మీటింగ్ కు అధికార రంగు పులిమి మహిళా సంఘం సభ్యులను ఒత్తిడులకు గురిచేస్తూ మీటింగ్ లకు తీసుకుపోయే నీచ సంస్కృతి బిఆర్ఎస్ పార్టీదనీ, అధికార పార్టీ నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా గెలిచేది ప్రజాస్వామ్యమేనని అన్నారు. ప్రతిపక్ష నాయకుల అరెస్టుల పై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని ఎద్దేవా చేశారు. అరెస్ట్ అయిన వారిలో తలారి సోమయ్య కూడా ఉన్నారు.

## మళ్లీ మనమే అధికారంలోకి వస్తాం మంత్రి కేటీఆర్




**తొర్రూర్ అక్టోబర్ 9 (మనం న్యూస్):** దయాకర్ రావుని లక్ష ఓట్ల మెజారిటీ తో గెలిపిస్తమన్నందుకు నియోజవర్గ ప్రజలకు ధన్యవాదాలు, కెసిఆర్ కు లెక్క కుదిరింది. ఇక 6 మనకు అచ్చొచ్చిన సంఖ్య. కెసిఆర్ ముద్దుగా మూడో సారి ముఖ్య మంత్రి అయినట్లే. మనసుతో అలోచించి ప్రజలు ఓటు వేయాలని రాష్ట్ర ఐటి శాఖా మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. తొర్రూరు లో జరిగిన పాలకుర్తి నియోజకవర్గం సంక్షేమ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏళ్ల కిందట ఎట్లున్నది? ఇవ్వాళ ఎట్లున్నది? ఆలోచించండి. సంక్షేమం, అభివృద్ధి, సాగు నీరు, తాగు నీరు ఏ విధంగా ఉన్నాయి? ఆలోచించండిదేశంలో రెండున్నర శాతం జనాభా ఉన్న రాష్ట్రం 30 శాతం అవార్డులు కొడుతున్నది. ఇదంతా ఉత్తిత్తిగా వస్తుందా? సీఎం కెసిఆర్ డైరెక్షన్, మంత్రి ఎర్రబెల్లి కృషి తో తెలంగాణ ఇదంతా సాధించింది. సీఎం కెసిఆర్ స్ఫూర్తి గా నిలిచారు. ఒకప్పుడు ఒక గంగాదేవి పల్లి మాత్రమే ఆదర్శ గ్రామంగా ఉంటే, ఇవ్వాళ రాష్ట్రంలో గ్రామాలన్నీ ఆదర్శంగా మారాయి. గ్రామాలకు కనీస మౌలిక సదుపాయాలు కలిగాయి. ట్రాక్టర్, ట్రాలీ, డంపింగ్ యార్డ్ వంటివెన్నో వచ్చాయి. ఒకప్పుడు కరెంటు వస్తే వార్త, ఇవ్వాళ తెలంగాణ లో కరెంటు పోతే వార్త. రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తుంటే, ఒక అనుమానపు పక్షి, ఎంపీ ఏదేదో మాట్లాడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ వాళ్లకు బంపర్ ఆఫర్ ఇస్తున్న. పాలకుర్తి లో కరెంటు వైర్లు పట్టుకోండి... కరెంటు ఎట్లుందో తెలుస్తుంది. తెలంగాణకు పట్టిన పీడ పోతుందని కెటిఆర్ పేర్కొన్నారు. సంక్రాంతి కి గంగిరెద్దుల వాళ్ల లాగా వస్తున్నారు. రూపాయలు సరిపోతలేవని, డాలర్లు తో వస్తున్నారు. దయాకర్ రావు కావాలా? చుట్టపు చూపుగా వచ్చే అమెరికా వాళ్ళు కావాలా? తేల్చుకోండి. ఇస్తే వద్దనకుండా మంచిగా తీసుకోండి... ఓటు మాత్రం కారు గుర్తుకు వేయండి అని కోరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గాన్ని వేల కోట్లతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసినా కాంగ్రెస్ నాయకులు మూర్ఖంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. వాళ్లు ఇవ్వాళ వచ్చి, రేపు పోయే వాళ్ళువాళ్ళ మాయ మాటలు నమ్మొద్దు అని కోరారు. తొలుత తొర్రూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి సభా వేదిక వరకు దాదాపు రెండు కిలోమీటర్ల మేర భారీ ఎత్తున బైక్ ర్యాలీ జరిగింది. ఈ సమావేశంలో శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్, ఎంపీలు ఒద్దిరాజు రవిచంద్ర, పసునూరి దయాకర్, మాలోత్ కవిత, జెడ్పీ ఛైర్మన్లుబిందు, గండ్ర జ్యోతి, సుధీర్ కుమార్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, ఎమ్మెల్యేలు రెడ్యా నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, ఆరోగ్య శ్రీ ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ ఎన్. సుధాకర్ రావు, రాష్ట్ర ఛైర్మన్లు, ఉమ్మడి జిల్లా నాయకులు, పార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నేతలు, ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వచ్చిన అశేష ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గ్రీవెన్స్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి....

### అదనపు కలెక్టర్. ఎం.డేవిడ్



**మహబూబాబాద్, అక్టోబర్ 09(మనం ప్రతినిధి):** గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరతిగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎం డేవిడ్ అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఇనుగుర్తి మండలానికి చెందిన ఉప్పలయ్య తనకు నెల్లికుదురు మండలంలోని రామన్నగూడెం శివారులో 927 సర్వే నెంబర్ గల 6 గుంటల భూమికి పట్టా చేసి ఇప్పించగలరని కోరారు.చిన్న గూడూరు మండలం గుండం రాజపల్లి గ్రామానికి చెందిన బూర్గుల లక్ష్మి నరసింహులపేట సొసైటీ బ్యాంకులో క్రాప్ లోన్ ను మాఫీ చేయించగలరని కోరారు.కేసముద్రం మండలానికి చెందిన బుర్ర ప్రవీణ్ మండల పరిధిలోని సర్వే నెం.350 లో గల 1.28 ఎకరాల భూమి ఫారెస్టు ప్రక్కన గలదని అట్టి భూమికి హద్దులు నిర్ణయించి ఇవ్వగలరని కోరారు.బయ్యారం మండలం నారాయణ పురం గ్రామానికి చెందిన బత్తుల రమణ తన ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలో పేరును సరిచేసి ఇవ్వగలరని కోరారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో దాదాపు 220 దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఖాళీ ప్లేట్లు, గరిటెలను ప్రదర్శిస్తూ కార్మికుల వినూత్న నిరసన

**గార్ల, అక్టోబర్ 09(మనం న్యూస్):** మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో 8 ప్రకారం వేతనాలను ఎరియర్స్ తో సహ చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మె సోమవారం 12వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్ లో ఖాళీ ప్లేట్ లను గరిటిలతో కొడుతూ ఖాళీ ప్లేట్ లను ప్రదర్శిస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని, కొత్త మోనును సవరించి,గుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించి, గ్యాస్ కు సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికుల కు కాటన్ బట్టలు యూనిఫాం ఇవ్వాలని,వంట షెడ్లు,వంట పాత్రలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక నెహ్రూ సెంటర్ లో ఆశా లు కండ్లకు నల్ల రిబ్బన్ లు కట్టుకుని మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ నాయకులు ఎస్.నాగరాజు,మధ్యాహ్న భోజన కార్మికులు విజయలక్ష్మి, పద్మ,రమా,రేణుక, సరిత,ఉమా,భారతమ్మ,భూతమ్మ, ముత్తమ్మ ఉన్నారు.

మనం
Follow : @Manamnews
మంగళవారం | ఖమ్మం
10 | 10 | 2023
www.manamnews.com
epaper.manamnews.com
ఖమ్మం

# పల్సర్ నూతన బైక్ లాంచ్

## వినియోగదారులకు నచ్చేలా బజాజ్ బైక్..

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు

**మరిపెడ, అక్టోబర్ 09(మనం న్యూస్):** మోటార్ బైకు రంగంలో బజాజ్ కంపెనీ ప్రజలను, వినియోగదారులను ఆకర్షించే విధంగా తమ మోడళ్లను లాంచ్ చేస్తోందని, నూతనంగా లాంచ్ చేసిన



పల్సర్ ఎన్150 యువతను అత్యధికంగా ఆకట్టుకునేలా ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. సోమవారం ఆయన మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని నాని మోటార్స్ షోరూంలో బజాజ్ పల్సర్ నూతన మోడల్ ఎన్ 150 బైక్ ను మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుగులోత్ వెంకన్నలతో కలిసి లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభిరుచులు, వారి ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా, మారుతున్న కాలానికి అనుగుణంగా బజాజ్ తన ప్రొడక్ట్ ను ఉత్పత్తి చేస్తోందన్నారు. నూతనంగా లాంచ్ చేసిన బైకు కొత్త ఫ్యూచర్లతో, నూతన లుక్ తో యువతను ఆర్షించేలా ఉందన్నారు. ఈ సందర్భంగా షోరూం ప్రొప్రైటర్ బిక్కి వేణు కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం షోరూం ప్రొప్రైటర్ మాట్లాడుతూ కొత్త బైకు నూతన ఫీచర్లతో లాంచ్ అయ్యిందని, అదే విధంగా దసరా పండుగ నేపథ్యంలో మరిపెడ షోరూం నందు కొత్త ఆఫర్లను వినియోగదారులకు కల్పించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం సూపర్వైజర్ కొండ కృష్ణ, బజాబ్ ఫైనాన్సర్ మెరుగు రాము, శ్రీరామ్ మేనేజర్ కిషోర్, అసిస్టెంట్ మేనేజర్ ఉపేందర్, మెకానిక్ అనీల్, టీవీఎస్ షోరూం డీలర్ శ్రీనివాస్, హోండా షోరూం డీలర్ నగేష్, హీరో షో రూం డీలర్ వెంకన్న, పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షిరాం వర్ధంతి వేడుకలు

**పెద్దవంగర, అక్టోబర్ 9, (మనం న్యూస్):** బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవార్ కాన్షిరామ్ 17వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీఎస్పీ మండల అధ్యక్షులు రాంపాక కిరణ్ పూలమాలవేసి నివాళు లర్పించారు, సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం



బిఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు సాహెబ్ కాన్షిరాం చిత్రపటాని బీఎస్పీ మండల పార్టీ అద్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా మాజీ అధ్యక్షులు యాసారపు ప్రవీణ్ హజరై మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో బహుజనసమాజ్ పార్టీ కాన్షీరాం బహుజనుల అభ్యున్నతి కోసం రాజకీయ సమీకరణాల కోసం నిరంతరం పనిచేశారని అన్నారు, ఈ కార్యక్రమంలో దోనక రాజేశ్వరీ, పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా ఇంఛార్జి యాసారపు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి చిలుకా మల్లేష్ , దండెంపల్లీ శ్యామ్, చిలుక గణేష్, దండెంపల్లీ శ్రీను, రాంపాక సతీష్,పాల్గొన్నారు.

# టిక్కెట్ ఎవరికి వచ్చిన కాంగ్రెస్ ను గెలుపించుకుంటాం : డాక్టర్ రవి నాయక్

**గార్ల, అక్టోబర్ 09(మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరిక టికెట్టు ఇచ్చిన వారి గెలుపుకోసం శాయశక్తులా కృషి చేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్టీ సెల్ అద్యక్షులు ఇల్లందు



నియోజకవర్గ నాయకులు డా.జి.రవి అన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణ గౌడ్ అద్యక్షతన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రవి నాయక్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించినటువంటి ఆరు గ్యారెంటీ కార్డులైనటువంటి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తుందని అన్నారు. రైతు భరోసా కింద కౌలు రైతులు రైతులకు పదిహేను వేల రూపాయలు వ్యవసాయ కూలీలకు 12000 రూపాయలు వరి పంటకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ గృహ జ్యోతి కింద ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, మండల నాయకులు పోలంపల్లి బిక్షపతి, నాని గౌడ్ గోపాల్, ధారావత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన వరి పంటలను పరిశీలించిన కొండూరు

## 5 వ,రోజు కొనసాగిన కొండూరు సుధాకర్ పాదయాత్ర

## సాగర్ ఆయకట్టు రైతుంగాన్ని ఆదుకోవాలి..

## లేదంటే ఆందోళనకు దిగుతా

## పాదయాత్రలో మీరు చూపుతున్న ఆప్యాయత జీవితంలో మర్చిపోనిది

**పెనుబల్లి, అక్టోబర్ 09(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ కో –చైర్మన్ ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరుడు కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ ఆశాజ్యోతి, ఉన్నత విద్యావంతుడు, ₹కొండూరు సుధాకర్ చేపట్టిన కాంగ్రెస్ పార్టీ విజయ సంకల్ప ప్రజా పాదయాత్ర 5వ రోజు పెనుబల్లి పట్టణం నుంచి ప్రారంభమైంది. రామచంద్రరావు బంజర ,లంకాసాగర్ క్రాస్ రోడ్, మండల పాడు, లంకపల్లి గ్రామాల మీదగా కొనసాగి మండలం పల్లెవాడ గ్రామానికి చేరుకుంది, ఈ సందర్భంగా లంకపల్లి గ్రామంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయ్ బాబు మాతృమూర్తి ,లంకపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి మువ్వా సరోజిని దేవి లంకపల్లి గ్రామస్తులు, డప్పు వాయిద్యాలతో, కోలాటం నృత్యాలతో ఘనంగా కొండూరు సుధాకర్ కి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు... ఈ సందర్భంగా కొండూరు సుధాకర్ మాట్లాడుతూ ఇంతటి ఆప్యాయత అపురూప స్వాగతం పలికిన లంకపల్లి గ్రామ ప్రజలను జీవితాంతం గుర్తు పెట్టుకుంటానని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పెద్ద





సంఖ్యలో హాజరయ్యారు....

# అమలులోకి ఎన్నికల ప్రవర్తన నియమావళి

**ఖమ్మం, అక్టోబర్ 10(కమనం బ్యూరో) :** భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, అదనపు




కలెక్టర్ లు సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 కు షెడ్యూల్ విడుదల చేసిందని, రాష్ట్ర




వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు , వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో లను తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు. నవంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, అప్పటి వరకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది శిక్షణ, తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని అన్నారు.రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి అదే రోజు అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లాలో దివ్యాంగుల ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు , ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు సేకరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్ ,ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లు మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు.నామినేషన్లు స్వీకరించే సమయంలో రిటర్నింగ్ అధికారులకు భద్రత ఏర్పాటు చేయాలని, అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్ లో అన్ని అంశాలు నింపారో లేదో చెక్ చేసుకోవాలని, నింపని పక్షంలో సదరు అభ్యర్థులకు రాత పూర్వకంగా సమాచారం అందించాలని అన్నారు ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన ప్రతినిధులు ప్రభుత్వ మిషనరీ ఎన్నికల కోసం వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని, ఓటింగ్ స్లిప్పుల పంపిణీ నామినేషన్ల ముగింపు తేది అనంతరం నుంచి చేపట్టాలని అన్నారు.ఈ వీడియో సమావేశంలో అదనపు డి.సి.పి. ప్రసాద్ రావు, ఏ.సి.పి. గణేష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాంబాబు, పాల్గొన్నారు.